గాంధీ పోరాటపటిమ స్ఫూర్తిదాయకం

కర్లపాలెం/భట్టిప్రోలు/వేమూరు/చెరుకుపల్లి/రేపల్లెరూరల్/నగరం/నిజాంపట్నం: అహింసా మార్గంలో గాంధీజీ చూపిన పోరాటపటిమ మనందరికీ స్ఫూర్తిదాయకమని ఎంపీపీ యారం వనజ చెప్పారు. బుధవారం గాంధీ జయంత్యుత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి ఎంపీపీ యారం వనజ, ఎంపీడీఓ శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఎలీషా బాబు, ఎంపీటీసీలు పందరబోయిన సుబ్బారావు, ఆసిఫ్ అలీ, తాండ్ర సాంబశివరావు, రాతంశెట్టి లక్ష్మణరావు అమీర్‌బేగ్ నాయకులు కంకిపాటి నాగరాజు, గొర్ల సుబ్బారావు పాల్గొన్నారు. కర్లపాలెం మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● భట్టిప్రోలు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంత్యుత్సవంలో సర్పంచ్ దారా రవి కిరణ్మయి, ఉప సర్పంచ్ బూర్లె రామప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు, దారా చెన్నయ్య పాల్గొన్నారు. అద్దేపల్లి రామనామ క్షేత్రం వద్ద విశ్రాంత ఉపాధ్యాయులు గాంధీజీకి నివాళి అర్పించారు. వెల్లటూరు జెడ్పీ హైస్కూల్‌లో గాంధీ చిత్రపటానికి హెచ్‌ఎం కె.అరుణ కుమారి పూలమాలలు వేశారు. వెల్లటూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కల్యాణ మండపం ఆవరణలోని గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నిర్వాహకులు నాగళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. భట్టిప్రోలు రథం సెంటర్‌లో వాసవీ క్లబ్, వాసవీ క్లబ్ వనిత సంయుక్త ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు బూర్లె రామ ప్రసాద్, తూనుగుంట్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

● అమర్తలూరు తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి తహసీల్దార్ నెహ్రూ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దారు శివయ్య పాల్గొన్నారు.

● చెరుకుపల్లి మండలం గుళ్లపల్లిలో జరిగిన గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంత్యుత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గాంధీజీ శాంతిమార్గం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చెరుకుపల్లి మండలం గుళ్లపల్లిలో గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ తదితరులు



నగరం మండలం ధూళిపూడిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దృశ్యం



భట్టిప్రోలు పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ రవి కిరణ్మయి

● రేపల్లె ఓల్డ్ టౌన్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు కాశేపల్లి ఈశ్వరబాబు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, కౌన్సిలర్ బొలిశెట్టి సత్యనారాయణ, టీడీపీ నాయకుడు అనగాని శివప్రసాద్, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కట్టా మంగ, కమిషనర్ సాంబశివరావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, రేపల్లె పోలీసు స్టేషన్‌లో సీఐలు మల్లికార్జునరావు, సురేష్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శోభారాణి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ ఆర్.దివాకర్ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో బీజేపీ నాయకులు పిన్ని సాంబశివరావు తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీరామ్‌ప్రసాద్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరం ఎస్వీఆర్‌ఎం కళాశాలలో గాంధీ జయంతిని నిర్వహించారు. కరస్పాడెంట్ బుచ్చియ్యచౌదరి పాల్గొన్నారు. ధూళిపూడి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంత్యుత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తూనుగుంట్ల శ్రీనివాసరావు, నాయకులు పేర్ల నాగేశ్వరావు, స్వామిలక్ష్మణరావు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

● నిజాంపట్నం మండలంలోని అడవులదీవిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు అద్దేపల్లి లక్ష్మీనరసింహారావు, వంకాయల గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



అమర్తలూరు తహసీల్దారు కార్యాలయంలో గాంధీ జయంత్యుత్సవం



రేపల్లె తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో..



రేపల్లె పోలీసుస్టేషన్ ఆవరణలో..



మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీపీ వనజ, ఎంపీడీఓ శ్రీనివాసరావు



వెల్లటూరులో గాంధీజీ, పొట్టిశ్రీరాములు విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న వాసవీ క్లబ్ నిర్వాహకులు



రేపల్లెలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు

క్లుప్తంగా

ఉపాధ్యాయుల సత్యాగ్రహ దీక్ష



రేపల్లె రూరల్: మున్సిపల్ స్కూళ్లలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం రేపల్లె మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. మున్సిపల్ స్కూళ్లలో స్కూల్ అసిస్టెంట్లకు సీనియారిటీ ప్రకారం ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయులకు జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, హైస్కూళ్లలో పనిచేస్తున్న సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, మెర్జింగ్ స్కూల్స్‌లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మృత్యుంజయరావు, రత్నబాబు, శ్రీనివాసరావు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐగా రవికుమార్ బాధ్యతల స్వీకరణ



వేమూరు: వేమూరు ఎక్సైజ్ స్టేషన్ సీఐగా జి.రవి కుమార్ బుధవారం బాధ్యతలు చేట్టారు. ఒంగోలులో అసిస్టెంట్ కమిషన్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారిగా పని చేస్తూ బదిలీపై వేమూరు ఎక్సైజ్ సీఐగా వచ్చారు.

190 మద్యం సీసాలు స్వాధీనం



అమర్తలూరు(వేమూరు) అమర్తలూరు మండలంలోని పాంచాళవరం అడ్డరోడ్డు వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిపిన తనిఖీల్లో 190 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ అమర్ వర్ధన్ తెలిపారు. మద్యం తరలిస్తున్న వ్యక్తులు సీసాలను వదిలి పరారయ్యారని, వారిని అరెస్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

చినపులివర్రులో నగర సంకీర్తన



కొల్లూరు : చినపులివర్రులో టీటీడీ, ఉమ్మడి గుంటూరు జిల్లా హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నుంచి ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు శుక్రవారం వరకు నాలుగురోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం గోవింద నామాలతో నగర సంకీర్తన నిర్వహించారు. ధార్మిక ఉపన్యాసం చేశారు. లక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కూచిభట్ల శ్రీనివాస్ శర్మ, బూర్లె అరుణకుమారి, కూచిబొట్ల లక్ష్మిగాయత్రి, అనవరపు నాగమణి, మండలపు రాజకుమారి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యవంత సమాజం



రేపల్లె రూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంత సమాజం సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ చెప్పారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని వాటర్ ట్యాంక్ సమీపంలో నిర్వహించిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు అనగాని శివప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, శానిటరీ ఇనిస్పెక్టర్ రామచంద్రరావు, శానిటరీ సెక్రటరీ సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

కర్లపాలెం: ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరిపి తరలించే వారిపై చట్టప్రకారం కేసులు పెడతామని కర్లపాలెం ఎస్‌ఐ రవీంద్ర హెచ్చరించారు. కర్లపాలెం మండల పరిధిలోని యాజలి గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం కర్లపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్‌ఐ రవీంద్ర వివరించారు.

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

రేపల్లె రూరల్: తెనాలిలోని ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 1న నిర్వహించిన స్కూల్‌గేమ్స్ తైక్వాండో జిల్లాస్థాయి టోర్నమెంట్‌లో రేపల్లె పట్టణానికి చెందిన కింగ్స్‌వే అకాడమీ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. పట్టణంలోని కింగ్స్‌వే అకాడమీ ఆవరణలో విజేతలకు బుధవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అకాడమీ గ్రాండ్ మాస్టర్ కె.జగన్మోహనరావు మాట్లాడుతూ తమ అకాడమీలోని క్రీడాకారులు ఒక రజత పతకాన్ని, నాలుగు కాంస్య పతకాలను సాధించినట్లు పేర్కొన్నారు. పి.ప్రణవ్‌సాయి రాఘవ రజత పతకాన్ని సాధించగా, జి.సోహాన్, చరణ్‌గౌడ్, నిఖిలేష్ వర్మ, ఎ.రోషన్ కుమార్ కాంస్య పతకాలను సాధించారని పేర్కొన్నారు. క్రీడాకారులను అభినందించిన వారిలో కోచ్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



విజేతలను అభినందిస్తున్న దృశ్యం

చేనేత కార్మికులు సంఘటితంగా పోరాడాలి

భట్టిప్రోలు: స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో చేనేత పరిశ్రమ రక్షణ కోసం కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ చేనేత కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.బాలాజీ, ఏపీ చేనేత కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా నాయకులు సత్యనారాయణ పిలుపు నిచ్చారు. మహాత్మా గాంధీ జయంత్యుత్సవం సందర్భంగా బుధవారం భట్టిప్రోలు రథం సెంటర్‌లో గాంధీజీ విగ్రహం వద్ద చేనేత కార్మికులు ప్లకార్డులు చేబూని నిరసన వ్యక్తం చేశారు. నేతన్నల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో చేనేత నాయకులు బి.సత్యన్నారాయణ, బి.నాగమల్లేశ్వరరావు, కె.వీరమోహన్‌రావు, కార్మికులు పార్థసారథి, ప్రసాద్, నాగభూషణం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



భట్టిప్రోలులో గాంధీజీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, కార్మికులు

• దసరా శోభ



దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా రేపల్లె పట్టణంలోని అమ్మవారి ఆలయాలు విద్యుద్దీప కాంతుల్లో ధగధగలాడుతున్నాయి. దేదీప్యమానంగా శోభిల్లుతున్న రేపల్లె గ్రామ దేవత బూరుగులమ్మ ఆలయాన్ని చిత్రంలో చూడొచ్చు. – రేపల్లె రూరల్

రక్తదాత ప్రేమ్‌కుమార్‌కు అభినందన

తెనాలి: సమాజసేవలతోపాటు 29 పర్యాయాలు రక్తదానం చేసిన ఆర్టీసీ తెనాలి డిపో జూనియర్ అసిస్టెంట్ ఈపూరి ప్రేమ్‌కుమార్‌ను బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహ కమిటి, అంబేడ్కర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పట్టణ చినరావూరులో జగజ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట సత్కరించారు. జాతీయ రక్తదాన దినోత్సవం రోజైన మంగళవారం రాత్రి ఈ సత్కారాన్ని చేశారు. తెనాలి రూరల్ మండలం పెదరావూరు గ్రామానికి చెందిన ఈపూరి ప్రేమ్‌కుమార్ తెనాలి ఆర్టీసీ డిపో కండక్టర్‌గా సుమారు 28 ఏళ్లు, పని చేసి జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది గత ఆరేళ్లుగా ఇక్కడే పనిచేస్తున్నారని వక్తలు చెప్పారు. మరోవైపు సమాజసేవ, రక్తదానం ఆయనకు ఇష్టమైన అంశాలుగా తెలిపారు. కరోనా కాలంలో డిపో పరిధిలో వైద్యశిబిరాలను ఏర్పాటుచేసి, తాను ఆరుసార్లు రక్తదానం చేశారని తెలిపారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఆళ్లమూడి ప్రభాకరరావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమానికి పులివర్తి లక్ష్మయ్య, గుంటూరు కోర్టు సీనియర్ ఏపీపీ సుద్దపల్లి సుకుమార్, కూచిపూడి రాజేష్ కుమార్, మాజీ ఎపీపీ ఇందుపల్లి రాజారామ్, న్యాయవాదులు ఉప్పుటూరి శరత్, మానుకొండ లెనిన్ వర్మ, గద్దల ఆల్విన్ బాబు, సుద్దపల్లి మురళీధర్, ప్రసాద్, ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్, గుంటూరు నాగేశ్వరరావు, బీఎస్ఎన్ఎల్ మాజీ ఉద్యోగి సీహెచ్ భాస్కరరావు, అత్తోట శ్యామ్‌బాబు, పట్టణ ఎమ్మార్పీయస్ నాయకుడు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సీఐటీయూ చేయూత

భట్టిప్రోలు: సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భట్టిప్రోలు మండలం పెసర్లంకలోని 400 వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్ అందించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో వరద ముంపు గ్రామాలలో ఉన్న 400 కార్మిక కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందచేశారు. కార్యక్రమంలో సీఐటీయు రాష్ట్ర కార్యదర్శులు కె.ధనలక్ష్మి, కె.ఉమామహేశ్వరరావు, ఆర్‌వీ ఉమామహేశ్వరరావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు సీహెచ్ మణిలాల్, ఉపాధ్యక్షులు జి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

తెనాలిఅర్బన్: అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ టీచర్స్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని యుటీఎఫ్ జిల్లా నాయకులు గయాసదౌలా, సాంబశివరావులు డిమాండ్ చేశారు. యుటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మార్కెట్ ముందు ఉన్న గాంధీ విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూల్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టులలో ఉపాధ్యాయుల నియామకాలు జరపాలని కోరారు. అలాగే సీనియర్‌లకు ప్రమోషన్‌లు ఇవ్వాలని, జీపీఎఫ్ ఖాతాలు తెరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేధర్నాధ్, డీవీఆర్ ప్రసాద్, కె.సుందరరావు, ప్రసన్నత్ పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం ముందు ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయుల

సమాచార హక్కుపై అవగాహన ఉండాలి

కొల్లిపర: ప్రభుత్వ సంస్థల నుంచి ప్రజలు, రైతులు కోరిన సమాచారం ఒక హక్కుగా పొందడానికి వీలు కల్పించిన చట్టమే సమాచార హక్కు చట్టం 2005 అని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని ఏవో కె.వెంకటరావు అన్నారు. పంచాయతీ కార్యాలయాల్లో ప్రభుత్వం బుధవారం నిర్వహించిన గ్రామ సభలల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన కల్పించారు.

జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలలో సూరేపల్లి విద్యార్థిని ప్రతిభ



జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలలో ప్రతిభ చూపిన నవ్య

సూరేపల్లి(భట్టిప్రోలు): బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో సేవ్ ద గరల్ చైల్డ్ అనే అంశంపై జిల్లాస్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో భట్టిప్రోలు మండలం సూరేపల్లి వీపీ అండ్ జీఎస్‌ఎం హైస్కూల్‌కు చెందిన శనగపల్లి నవ్య (10వ తరగతి) ఉత్తమ ప్రతిభ కనబరించింది. జిల్లాస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచింది. మంగళవారం ఈ పోటీలు జరిగాయి. ఈనెల 28న బాపట్ల హైస్కూల్‌లో రాష్ట్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-2047 అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో కూడా నవ్య ద్వితీయ స్థానం సాధించింది. నవ్యను హెచ్‌ఎం కె.శ్రీనివాస శర్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

రైల్లో నుంచి పడి యువకుడి మృతి

తెనాలిరూరల్: రైలు నుండి పడి గుర్తు తెలియని యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆత్మకూరు లెవల్ క్రాసింగ్ గేటు సమీపంలో పట్టాల వెంబడి మృతదేహం ఉందన్న సమాచారంతో తెనాలి జీఆర్పీ పోలీసులు ఘటనాస్థలాన్ని బుధవారం పరిశీలించారు. సుమారు 28 నుండి 30 ఏళ్ల మధ్య వయసున్న యువకుడి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి జేబులో ఉన్న పత్రాల ఆధారంగా అస్సాంకు చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. గౌహటి నుండి బెంగళూరు వెళ్లే రైలులో ప్రయాణిస్తూ పడి ఉంటాడని నిర్ధారణకు వచ్చారు. మృతదేహాన్ని తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటాద్రి తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9440627554 నంబరులో సంప్రదించాలన్నారు.

మద్యం మత్తులో స్క్రూడ్రైవర్‌తో దాడి

తెనాలిరూరల్: మద్యం మత్తులో బంధువుపై యువకుడు స్క్రూడ్రైవర్‌తో దాడి చేసిన ఘటన తెనాలి యడ్ల లింగయ్య కాలనీలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాలనీకి చెందిన నలుగురు యువకులు తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో రోడ్డుపై మద్యం తాగుతున్నారు. అదే సమయంలో అటుగా వెళుతున్న యువకుల బంధువైన టైలరింగ్ పని చేసే గురు, బహిరంగంగా మద్యం తాగడంపై అసహనం వ్యక్తం చేశాడు. యువకుల్లో ఒకడైన సాయి గురుపై స్క్రూడ్రైవర్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. బాధితుడిని తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించగా మెరుగైన చికిత్స కోసం గుంటూరు పంపారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు

మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక

తెనాలిఅర్బన్: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. స్వచ్ఛతా హీసేవా ముగింపు కార్యక్రమంలో భాగంగా మార్కెట్ ఏరియాను బుధవారం ఊడ్చి శుభ్రం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని 40 వార్డులలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, కమిషనర్ బండి శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి, మేనేజర్ దేవసేన, ఆరోగ్యాధికారిణీ డాక్టర్ కె హెలెన్ నిర్మల, ఎసీపీలు సుబ్బారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

తెనాలిఅర్బన్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో టుటౌన్ పోలీస్ స్టేషన్ ఎదురు రోడ్డులోని పేదలకు బుధవారం బియ్యం పంపిణీ చేశారు. అక్కడున్న పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేయటమే కాకుండా పేదలను ఆదుకునేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గుండు శివ, తిరుమల సాయి పాల్గొన్నారు.

గాంధీ పోరాటపటిమ స్ఫూర్తిదాయకం

కర్లపాలెం/భట్టిప్రోలు/వేమూరు/చెరుకుపల్లి/రేపల్లెరూరల్/నగరం/నిజాంపట్నం: అహింసా మార్గంలో గాంధీజీ చూపిన పోరాటపటిమ మనందరికీ స్ఫూర్తిదాయకమని ఎంపీపీ యారం వనజ చెప్పారు. బుధవారం గాంధీ జయంత్యుత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి ఎంపీపీ యారం వనజ, ఎంపీడీఓ శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఎలీషా బాబు, ఎంపీటీసీలు పందరబోయిన సుబ్బారావు, ఆసిఫ్ అలీ, తాండ్ర సాంబశివరావు, రాతంశెట్టి లక్ష్మణరావు అమీర్‌బేగ్ నాయకులు కంకిపాటి నాగరాజు, గొర్ల సుబ్బారావు పాల్గొన్నారు. కర్లపాలెం మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- భట్టిప్రోలు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంత్యుత్సవంలో సర్పంచ్ దారా రవి కిరణ్మయి, ఉప సర్పంచ్ బూర్లె రామప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు, దారా చెన్నయ్య పాల్గొన్నారు. అద్దేపల్లి రామనామ క్షేత్రం వద్ద విశ్రాంత ఉపాధ్యాయులు గాంధీజీకి నివాళి అర్పించారు. వెల్లటూరు జెడ్పీ హైస్కూల్‌లో గాంధీ చిత్రపటానికి హెచ్‌ఎం కె.అరుణ కుమారి పూలమాలలు వేశారు. వెల్లటూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కల్యాణ మండపం ఆవరణలోని గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నిర్వాహకులు నాగళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. భట్టిప్రోలు రథం సెంటర్‌లో వాసవీ క్లబ్, వాసవీ క్లబ్ వనిత సంయుక్త ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు బూర్లె రామ ప్రసాద్, తూనుగుంట్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.
- అమర్తలూరు తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి తహసీల్దార్ నెహ్రూ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దారు శివయ్య పాల్గొన్నారు.
- చెరుకుపల్లి మండలం గుళ్లపల్లిలో జరిగిన గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంత్యుత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గాంధీజీ శాంతిమార్గం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
- రేపల్లె ఓల్డ్ టౌన్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు కాశేపల్లి ఈశ్వరబాబు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, కౌన్సిలర్ బొలిశెట్టి సత్యనారాయణ, టీడీపీ నాయకుడు అనగాని శివప్రసాద్, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కట్టా మంగ, కమిషనర్ సాంబశివరావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, రేపల్లె పోలీసు స్టేషన్‌లో సీఐలు మల్లికార్జునరావు, సురేష్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శోభారాణి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ ఆర్.దివాకర్ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో బీజేపీ నాయకులు పిన్ని సాంబశివరావు తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.
- నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీరామ్‌ప్రసాద్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరం ఎస్వీఆర్‌ఎం కళాశాలలో గాంధీ జయంతిని నిర్వహించారు. కరస్పాండెంట్ బుచ్చియ్యచౌదరి పాల్గొన్నారు. ధూళిపూడి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంత్యుత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తూనుగుంట్ల శ్రీనివాసరావు, నాయకులు పేర్ల నాగేశ్వరావు, స్వామిలక్ష్మణరావు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.
- నిజాంపట్నం మండలంలోని అడవులదీవిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంతి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు అద్దేపల్లి లక్ష్మీనరసింహారావు, వంకాయల గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.


చెరుకుపల్లి మండలం గుళ్లపల్లిలో గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ తదితరులు


నగరం మండలం ధూళిపూడిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దృశ్యం


భట్టిప్రోలు పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ రవి కిరణ్మయి


అమర్తలూరు తహసీల్దారు కార్యాలయంలో గాంధీ జయంత్యుత్సవం


రేపల్లె తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో..


రేపల్లె పోలీసుస్టేషన్ ఆవరణలో..


మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీపీ వనజ, ఎంపీడీఓ శ్రీనివాసరావు


వెల్లటూరులో గాంధీజీ, పొట్టిశ్రీరాములు విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న వాసవీ క్లబ్ నిర్వాహకులు


రేపల్లెలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు

క్లుప్తంగా

ఉపాధ్యాయుల సత్యాగ్రహ దీక్ష



రేపల్లె రూరల్: మున్సిపల్ స్కూళ్లలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం రేపల్లె మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. మున్సిపల్ స్కూళ్లలో స్కూల్ అసిస్టెంట్లకు సీనియారిటీ ప్రకారం ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయులకు జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, హైస్కూళ్లలో పనిచేస్తున్న సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, మెర్జింగ్ స్కూల్స్‌లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మృత్యుంజయరావు, రత్నబాబు, శ్రీనివాసరావు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐగా రవికుమార్ బాధ్యతల స్వీకరణ



వేమూరు: వేమూరు ఎక్సైజ్ స్టేషన్ సీఐగా జి.రవి కుమార్ బుధవారం బాధ్యతలు చేట్టారు. ఒంగోలులో అసిస్టెంట్ కమిషన్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారిగా పని చేస్తూ బదిలీపై వేమూరు ఎక్సైజ్ సీఐగా వచ్చారు.

190 మద్యం సీసాలు స్వాధీనం



అమర్తలూరు(వేమూరు) అమర్తలూరు మండలంలోని పాంచాళవరం అడ్డరోడ్డు వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిపిన తనిఖీల్లో 190 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ అమర్ వర్థన్ తెలిపారు. మద్యం తరలిస్తున్న వ్యక్తులు సీసాలను వదిలి పరారయ్యారని, వారిని అరెస్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

చినపులివర్రులో నగర సంకీర్తన



కొల్లూరు : చినపులివర్రులో టీటీడీ, ఉమ్మడి గుంటూరు జిల్లా హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నుంచి ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు శుక్రవారం వరకు నాలుగురోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం గోవింద నామాలతో నగర సంకీర్తన నిర్వహించారు. ధార్మిక ఉపన్యాసం చేశారు. లక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజలు చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కూచిభట్ల శ్రీనివాస్ శర్మ, బూర్లె అరుణకుమారి, కూచిబొట్ల లక్ష్మిగాయత్రి, అనవరపు నాగమణి, మండలపు రాజకుమారి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యవంత సమాజం



రేపల్లె రూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంత సమాజం సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ చెప్పారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని వాటర్ ట్యాంక్ సమీపంలో నిర్వహించిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు అనగాని శివప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, శానిటరీ ఇనిస్పెక్టర్ రామచంద్రరావు, శానిటరీ సెక్రటరీ సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

కర్లపాలెం: ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరిపి తరలించే వారిపై చట్టప్రకారం కేసులు పెడతామని కర్లపాలెం ఎస్‌ఐ రవీంద్ర హెచ్చరించారు. కర్లపాలెం మండల పరిధిలోని యాజలి గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం కర్లపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్‌ఐ రవీంద్ర వివరించారు.

తైక్వాండోలో పోటీల్లో ప్రతిభ

రేపల్లె రూరల్: తెనాలిలోని ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 1న నిర్వహించిన స్కూల్‌గేమ్స్ తైక్వాండో జిల్లాస్థాయి టోర్నమెంట్‌లో రేపల్లె పట్టణానికి చెందిన కింగ్స్‌వే అకాడమీ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. పట్టణంలోని కింగ్స్‌వే అకాడమీ ఆవరణలో విజేతలకు బుధవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అకాడమీ గ్రాండ్ మాస్టర్ కె.జగన్మోహనరావు మాట్లాడుతూ తమ అకాడమీలోని క్రీడాకారులు ఒక రజత పతకాన్ని, నాలుగు కాంస్య పతకాలను సాధించినట్లు పేర్కొన్నారు. పి.ప్రణవ్‌సాయి రాఘవ రజత పతకాన్ని సాధించగా, జి.సోహాన్, చరణ్‌గౌడ్, నిఖిలేష్ వర్మ, ఎ.రోషన్ కుమార్ కాంస్య పతకాలను సాధించారని పేర్కొన్నారు. క్రీడాకారులను అభినందించిన వారిలో కోచ్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.


విజేతలను అభినందిస్తున్న దృశ్యం

చేనేత కార్మికులు సంఘటితంగా పోరాడాలి

భట్టిప్రోలు: స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో చేనేత పరిశ్రమ రక్షణ కోసం కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ చేనేత కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.బాలాజి, ఏపీ చేనేత కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా నాయకులు సత్యనారాయణ పిలుపు నిచ్చారు. మహాత్మా గాంధీ జయంత్యుత్సవం సందర్భంగా బుధవారం భట్టిప్రోలు రథం సెంటర్‌లో గాంధీజీ విగ్రహం వద్ద చేనేత కార్మికులు ప్లకార్డులు చేబూని నిరసన వ్యక్తం చేశారు. నేతన్నల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో చేనేత నాయకులు బి.సత్యన్నారాయణ, బి.నాగమల్లేశ్వరరావు, కె.వీరమోహన్‌రావు, కార్మికులు పార్థసారథి, ప్రసాద్, నాగభూషణం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


భట్టిప్రోలులో గాంధీజీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, కార్మికులు

• దసరా శోభ


దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా రేపల్లె పట్టణంలోని అమ్మవారి ఆలయాలు విద్యుద్దీప కాంతుల్లో ధగధగలాడుతున్నాయి. దేదీప్యమానంగా శోభిల్లుతున్న రేపల్లె గ్రామ దేవత బూరుగులమ్మ ఆలయాన్ని చిత్రంలో చూడొచ్చు. – రేపల్లె రూరల్

రక్తదాత ప్రేమ్‌కుమార్‌కు అభినందన

తెనాలి: సమాజసేవలతోపాటు 29 పర్యాయాలు రక్తదానం చేసిన ఆర్టీసీ తెనాలి డిపో జూనియర్ అసిస్టెంట్ ఈపూరి ప్రేమ్‌కుమార్‌ను బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ కమిటి, అంబేడ్కర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పట్టణ చినరావూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట సత్కరించారు. జాతీయ రక్తదాన దినోత్సవం రోజైన మంగళవారం రాత్రి ఈ సత్కారాన్ని చేశారు. తెనాలి రూరల్ మండలం పెదరావూరు గ్రామానికి చెందిన ఈపూరి ప్రేమ్‌కుమార్ తెనాలి ఆర్టీసీ డిపో కండక్టర్‌గా సుమారు 28 ఏళ్లు, పని చేసి జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది గత ఆరేళ్లగా ఇక్కడే పనిచేస్తున్నారని వక్తలు చెప్పారు. మరోవైపు సమాజసేవ, రక్తదానం ఆయనకు ఇష్టమైన అంశాలుగా తెలిపారు. కరోనా కాలంలో డిపో పరిధిలో వైద్యశిబిరాలను ఏర్పాటుచేసి, తాను ఆరుసార్లు రక్తదానం చేశారని తెలిపారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఆళ్లమూడి ప్రభాకరరావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమానికి పులివర్తి లక్ష్మయ్య, గుంటూరు కోర్టు సీనియర్ ఏపీపీ సుద్దపల్లి సుకుమార్, కూచిపూడి రాజేష్ కుమార్, మాజీ ఎపీపీ ఇందుపల్లి రాజారామ్, న్యాయవాదులు ఉప్పుటూరి శరత్, మానుకొండ లెనిన్ వర్మ, గద్దల ఆల్విన్ బాబు, సుద్దపల్లి మురళీధర్, ప్రసాద్, ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్, గుంటూరు నాగేశ్వరరావు, బీఎస్ఎన్ఎల్ మాజీ ఉద్యోగి సీహెచ్ భాస్కరరావు, అత్తోట శ్యామ్‌బాబు, పట్టణ ఎమ్మార్పీయస్ నాయకుడు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సీఐటీయూ చేయూత

భట్టిప్రోలు: సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భట్టిప్రోలు మండలం పెసర్లంకలోని 400 వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్ అందించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో వరద ముంపు గ్రామాలలో ఉన్న 400 కార్మిక కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందచేశారు. కార్యక్రమంలో సీఐటీయు రాష్ట్ర కార్యదర్శులు కె.ధనలక్ష్మి, కె.ఉమామహేశ్వరరావు, ఆర్‌వీ ఉమామహేశ్వరరావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు సీహెచ్ మణిలాల్, ఉపాధ్యక్షులు జి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

తెనాలిఅర్బన్: అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ టీచర్స్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని యుటీఎఫ్ జిల్లా నాయకులు గయాసదౌలా, సాంబశివరావులు డిమాండ్ చేశారు. యుటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మార్కెట్ ముందు ఉన్న గాంధీ విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూల్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టులలో ఉపాధ్యాయుల నియామకాలు జరపాలని కోరారు. అలాగే సీనియర్‌లకు ప్రమోషన్‌లు ఇవ్వాలని, జీపీఎఫ్ ఖాతాలు తెరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేధర్నాథ్, డీవీఆర్ ప్రసాద్, కె.సుందరరావు, ప్రసన్నత్ పాల్గొన్నారు.


గాంధీ విగ్రహం ముందు ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయుల

సమాచార హక్కుపై అవగాహన ఉండాలి

కొల్లిపర: ప్రభుత్వ సంస్థల నుంచి ప్రజలు, రైతులు కోరిన సమాచారం ఒక హక్కుగా పొందడానికి వీలు కల్పించిన చట్టమే సమాచార హక్కు చట్టం 2005 అని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని ఏవో కె.వెంకటరావు అన్నారు. పంచాయతీ కార్యాలయాల్లో ప్రభుత్వం బుధవారం నిర్వహించిన గ్రామ సభలల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన కల్పించారు.

జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలలో సూరేపల్లి విద్యార్థిని ప్రతిభ


జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలలో ప్రతిభ చూపిన నవ్య

సూరేపల్లి(భట్టిప్రోలు): బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో సేవ్ ద గరల్ చైల్డ్ అనే అంశంపై జిల్లాస్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో భట్టిప్రోలు మండలం సూరేపల్లి వీపీ అండ్ జీఎస్ఎం హైస్కూల్‌కు చెందిన శనగపల్లి నవ్య (10వ తరగతి) ఉత్తమ ప్రతిభ కనబరించింది. జిల్లాస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచింది. మంగళవారం ఈ పోటీలు జరిగాయి. ఈనెల 28న బాపట్ల హైస్కూల్‌లో రాష్ట్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-2047 అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో కూడా నవ్య ద్వితీయ స్థానం సాధించింది. నవ్యను హెచ్‌ఎం కె.శ్రీనివాస శర్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

రైల్లో నుంచి పడి యువకుడి మృతి

తెనాలిరూరల్: రైలు నుండి పడి గుర్తు తెలియని యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆత్మకూరు లెవల్ క్రాసింగ్ గేటు సమీపంలో పట్టాల వెంబడి మృతదేహం ఉందన్న సమాచారంతో తెనాలి జీఆర్పీ పోలీసులు ఘటనాస్థలాన్ని బుధవారం పరిశీలించారు. సుమారు 28 నుండి 30 ఏళ్ల మధ్య వయసున్న యువకుడి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి జేబులో ఉన్న పత్రాల ఆధారంగా అస్సాంకు చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. గౌహతి నుండి బెంగళూరు వెళ్లే రైలులో ప్రయాణిస్తూ పడి ఉంటాడని నిర్ధారణకు వచ్చారు. మృతదేహాన్ని తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ వెంకటాద్రి తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9440627554 నంబరులో సంప్రదించాలన్నారు.

మద్యం మత్తులో స్క్రూడ్రైవర్‌తో దాడి

తెనాలిరూరల్: మద్యం మత్తులో బంధువుపై యువకుడు స్క్రూడ్రైవర్‌తో దాడి చేసిన ఘటన తెనాలి యడ్ల లింగయ్య కాలనీలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాలనీకి చెందిన నలుగురు యువకులు తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో రోడ్డుపై మద్యం తాగుతున్నారు. అదే సమయంలో అటుగా వెళుతున్న యువకుల బంధువైన టైలరింగ్ పని చేసే గురు, బహిరంగంగా మద్యం తాగడంపై అసహనం వ్యక్తం చేశాడు. యువకుల్లో ఒకడైన సాయి గురుపై స్క్రూడ్రైవర్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. బాధితుడిని తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించగా మెరుగైన చికిత్స కోసం గుంటూరు పంపారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు

మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక

తెనాలిఅర్బన్: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. స్వచ్ఛతా హీసేవా ముగింపు కార్యక్రమంలో భాగంగా మార్కెట్ ఏరియాను బుధవారం ఊడ్చి శుభ్రం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని 40 వార్డులలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, కమిషనర్ బండి శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి, మేనేజర్ దేవసేన, ఆరోగ్యాధికారిణీ డాక్టర్ కె హెలెన్ నిర్మల, ఎసీపీలు సుబ్బారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

తెనాలిఅర్బన్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో టుటౌన్ పోలీస్ స్టేషన్ ఎదురు రోడ్డులోని పేదలకు బుధవారం బియ్యం పంపిణీ చేశారు. అక్కడున్న పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేయటమే కాకుండా పేదలను ఆదుకునేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గుండు శివ, తిరుమల సాయి పాల్గొన్నారు.